కథ

# మరో మజిలీకి

**ఫిబ్రవరి యిరవై తొమ్మిది.**

**రాజారావు సర్వీసులో ఆఖరి రోజు. ఆరోజు తను రిటైరవబో తున్నాడు. ముందురోజు రాత్రంతా అదే ఆలోచనతో నిద్రపట్ట లేదు. అప్పటిదాకా కలర్‌ఫుల్‌గా అనిపించిన జీవితం ఫేడౌట్ అయిన కేన్వాస్‌లా వెలవెలబోతూ మనోనేత్రాలకి తోచింది.**

అప్పుడే తనకి అరవయ్యేళ్ళు నిండాయా? విస్మయంగా అనిపించింది. నిన్న మొన్న కెరీర్ ప్రారంభించినట్టుంది. ఉద్యోగం, పెళ్ళి, పిల్లలు, బాధ్యతలు.. అన్నీ అయి ఆఖరి అధ్యాయంలా ఈ రిటైర్మెంటు. దాహం వేస్తోందని దోసిలి నిండా నీళ్ళు తీసుకుని తాగేలోగా చుక్క- చుక్కగా కారిపోయి ఖాళీ చేతులు మిగిలినట్టు క్షణాలన్నీ జీవితపు దోసిట్లోంచి జారిపోయాయి. తృష్ణ ఒక్కటే మిగిలింది. ఏం సాధించాడని? ఏం మిగిలిందని? రేపే మిటని? ఎలాగని?

అతి పెద్దదైన ఈ వ్యవస్థ నడవటానికి అవసరమయ్యే అసంఖ్యాకమైన నట్లూ బోల్టులలో తనొకడు. అరుగుదలే తప్ప ఎదుగుదల వుండదు.

హూ వోల్డ్ ఆర్యూ?

నువ్వెంత పాతబడ్డావు? అలా పాతబడి, చివికి, శిథిలమై ఏమీ లేకుండా పోవటడమే జీవితమా? జనాంతికంగా జరిగిపోయే ఈ ప్రక్రియ మొత్తమే జీవితమనుకుంటే తనకెందుకీ అశాంతి?

''ఇంకా నిద్రపోలేదా?'' పక్కనే వున్న భార్య అడిగింది.

''రేపటితో రిటైరవుతాను'' అన్నాడు మననం చేసుకుంటున్నట్టు. అప్పటికది ఎన్నోసారో, ఆమెతో ఆ విషయం అని. విసుగేసింది ఆమెకి. ఐనా దాన్ని ప్రదర్శించలేదు. కారణం ఆ విషయాన్ని పదేపదే తలుచుకుంటున్నాడంటే అతనెంత అప్సెటౌతున్నాడో దాని గురించి-

''దానికింత ఆలోచనెందుకు? ఉద్యోగంలో చేరాక రిటైరవక తప్పుతుందా? ఎందరు రిటైరవటం లేదు? మీరొక్కరేనా?'' మృదువుగా మందలించింది.

ఆమె మాటలకి ఉపశమనం కలగలేదు సరికదా, చివుక్కుమంది. తను చావుకి దగ్గరపడ్డాడా? మళ్ళీ మరో ఆలోచన.

''డబ్బంతా కలిపి ఐదు లక్షలొస్తుందా?''

''వస్తుందేమో?''

''ఏం చేద్దాం?''

రాజారావు చిన్నగా నవ్వాడు. ''ఆదాయం సగానికి తగ్గిపోతుంది'' గుర్తుచేసాడు.

''మరిద్దరికీ అంతకన్నా ఖర్చేం వుంటుంది? నార్త్ టూర్ వెళ్ళాలని ఎప్పటి నుంచో కోరిగ్గా వుంది. మా అన్నయ్యా వాళ్ళూ వెళ్ళినప్పుడు మననీ రమ్మన్నారు. గుర్తుందా? మనకి కుదర్లేదు.''

''పిల్లల డిమేండ్సేం వుంటాయో''

''ఇన్నాళ్ళూ అంటే మీకు చేతినిండా జీతం వుండేది. వాళ్లేం అడిగితే అదిచ్చాం. ఇప్పుడలా ఎలా కుదురుతుంది? ఈ డబ్బు వాళ్లకి పంచేస్తే ముందు ముందు మన అవసరాలకి వైద్యాలకి ఎలా? ఇప్పటిదాకా గడిపిన జీవితం వాళ్లది. ఇకమీదట గడపబోయేది మనిద్దరిదీ. కష్టమైనా సుఖమైనా మనిద్దరమే పంచుకోవాలి''

రాజారావు చకితుడయ్యాడు. లోకానికి భిన్నంగా ఆలోచిస్తోందేమిటి తన భార్య? ఇంత డబ్బు తన చేతికి వస్తోంటే వాళ్లు అడగకుండా వుంటారా? అడిగాక తను ఇవ్వకుండా వుండగలడా?

''పిల్లలు వాళ్ల దగ్గరకొచ్చి వుండమంటున్నారు. మీరు తొందరపడి మాటివ్వద్దు. ఇప్పటి నుంచీ మన అనుబంధాన్ని పరాయీకరణ చేయొద్దు'' స్పష్టంగా తన అభిప్రాయాన్ని చెప్పింది.

అప్పటి దాకా రాజారావు ఈ విషయం గురించి ఏమీ అనుకోలేదు. అతనికి ముగ్గురు సంతానం. ఇద్దరు కొడుకులూ, ఒక కూతురు. అందరికీ పెళ్ళిళ్లయ్యాయి. రెండేసి జీతాలు. రిటైరయ్యాక ఏ కొడుకు దగ్గరకో వెళ్లి వుండడం అనివార్యం అనే భావన అంతర్లీనంగా కదులుతుండేది. కానీ భార్య ఆలోచన దాని మూలాల్ని కదిలించింది. అతని ఆలోచనలు కొత్త దారిలోకి మళ్లాయి.

తమకీ పిల్లలకీ ఒక తరం అంతరం వుంది. సెంటిమెంట్సుకీ, అనుబంధాలకీ ప్రాధాన్యతనిచ్చి వ్యక్తిగత సౌఖ్యాలని పెద్దగా లెక్కించని తరం తమది. తన వరకూ తను సుఖంగానూ తటస్థంగానూ వుంటే చాలనుకునే తరం ఇప్పటివాళ్లది. డిటాచ్‌మెంటు వాళ్ళకలవాటు. బహుశా ఒకటి కారణం కావచ్చు. స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్ చాలా తీవ్రతరమైనది. ఒకప్పటి జీవితగమ్యం 'ప్రాప్తం' అనే పదంలో నిక్షిప్తమై వుండేది. దొరికిన దాంతో సరిపెట్టుకునేవారు. ఇప్పుడలా కాదు. ప్రతివారూ ప్రతీదీ కోరుకుంటున్నారు. అనర్హుడు అర్హుడికి పోటీ ఇస్తున్నాడు. ఈ నేపథ్యంలో మనిషిలో సెల్ఫ్ సెంటర్డ్‌నెస్ పెరిగి మెటీరియలిజానికి చోటిచ్చి, మానవసంబంధాలలోని సున్నితమైన అంశాలు దెబ్బతింటున్నాయి. అలాంటప్పుడు తను కొడుకుల దగ్గరకి వెళ్లి వుండడం అంత సమంజసం కాదేమో!

''ఇప్పటికిప్పుడు ఆలోచించి నిర్ణయించుకోవలసినంత తొందరేంలేదు. మనసులో వుంచుకోండి చాలు. మనిద్దరికీ వయసేం మించిపోలేదు. ఇంకా ఓపిగ్గా వున్నాం. అంతా ఎనభైలూ తొంభైలూ బతుకుతున్నారు. ఇప్పటినుంచీ వెళ్లి వాళ్ల మీద వాలిపోవడం దేనికి? దూరంగా వున్నంతసేపే ఏ అనుబంధాలైనా నిలుస్తాయి. వాటిని తొందరపడి తెంచుకునేకన్నా నిలకడగా వుండి నిలబెట్టుకోవటం మంచిది. మన గురించి మనం ఆలోచించుకోవటంలో తప్పులేదు. రిటైర్మెంటు ఆఖరి మజిలీ కాదు. ఆ తర్వాతది ఇంకొకటుంది. అక్కడికి చేరేదాకా మన జాగ్రత్త మనకి తప్పదు. ఎవరూ మన బరువు మొయ్యలేరు. అలా ఆశించడమూ తప్పే. ఇంక పడుకోండి'' అనేసి ఆమె నిద్రలోకి జారుకుంది.

★ ★ ★

''ఈవేళ కూడా ఇన్ని ఫైల్సేసుకుని కూర్చున్నారేంటి సార్?'' రాజారావు దగ్గర చనువున్న జూనియర్ క్లర్కు అడిగాడు.

''ఈ ఒక్కరోజేగా?'' రాజారావు గ్లూమీగా జవాబిచ్చాడు.

ఎంత వద్దనుకున్నా ఎక్కడో ఏదో నిరాశ అతన్ని మామూలుగా వుండనివ్వటంలేదు.

''అదేమిటి భాయ్? సర్వీసంతా వర్కు చెయ్యకుండానే జీతం తీసుకున్నారా?'' రెండేళ్ళ సర్వీసు మిగిలున్న ఇంకో కొలీగ్ జోక్ చేసాడు. అంతా ఎంజాయ్ చేసారా జోక్ని. పెద్దగా నవ్వేసారు. రాజారావు కూడా నవ్వేడు.. బలవంతంగా.

మేనేజరు దగ్గరనుంచీ పిలుపొచ్చిందతనికి. ఎందుకోననుకున్నాడు. తన దగ్గర మిగిలిపోయిన ముఖ్యమైన ఫైల్సేమున్నాయో గుర్తుతెచ్చుకున్నాడు. అలాంటివేమీ జ్ఞాపకానికి రాలేదు. పజిలవుతూనే వెళ్లాడు.

''కూర్చోండి'' సాదరంగా ఆహ్వానించాడు మేనేజరు. చాలా చిన్నవాడు. రాజారావు వయసులో సగం వుంటుంది. ఎంబీయే చేసి డైరెక్టుగా ఈ పోస్టులోకి వచ్చాడు. అయినా రాజారావుకి వ్యక్తిగత

మైన ఇంటరాక్షన్ తక్కువేం కాదు. ఆయన వచ్చాక ఆఫీసుల్లో సమస్యలు చాలావరకూ తగ్గాయనేది అతను గుర్తించిన విషయం. అదొక్కటే కాదు, తన పిల్లల్లో తను పార్శ్వాన్ని ఆయన్లో చూస్తాడు రాజారావు. ఏ మార్పులైతే కుటుంబంలోని బాంధవ్యాలని దెబ్బతీస్తున్నాయని రాత్రి మథనపడ్డాడో అవే మార్పులు సోషల్ రిలేషన్స్‌ని బాగుపరుస్తున్నాయనేది అర్థమవుతోంది.

''ఏంటి? చాలా డిప్రెస్డ్‌గా కనిపిస్తున్నారు? రిటైరవుతున్నానని బాధపడుతున్నారా?'' రాజారావు మనసు చదివినట్టు అడిగాడు.

ఇబ్బందిగా నవ్వాడు రాజారావు. ఆయన్నుంచి అలాంటి ప్రశ్నని ఆశించలేదేమో జవాబు చెప్పలేకపోయాడు.


''రిటైర్మెంటు తర్వాతి లైఫ్ ఎలా ప్లాన్ చేసుకున్నారు? ఇక్కడే వుంటారా? పిల్లల దగ్గరికి వెళ్లిపోతారా? ఏం చేస్తుంటారు మీ పిల్లలు?'' అంటూ ఎన్నో అడిగి, తన గురించి కూడా కొన్ని చెప్పాడు. ఆఖర్లో అన్నాడు-

''రిటైర్మెంటు జీవితానికి డెడ్ ఎండ్ అనుకుంటారు చాలామంది. అది తప్పని నా అభిప్రాయం. వయసు కారణంగా రిటైర్ చెయ్యటమనే పద్ధతికే నేను వ్యతిరేకిని. అనర్హుడైనా అరవయ్యేళ్లదాకా సర్వీసులో వుంచడం, అప్పటిదాకా ఎంతో బాగా పని చేస్తూ వచ్చిన వ్యక్తిని ఆ ఒక్క కారణాన్నా తొలగించడం... నాకొంత అసంబద్ధంగా అనిపించినా.. కానీ.. బాధ్యతల నుంచీ మనిషికి ఏదో ఒకరోజున విముక్తి కావాలి. కాబట్టి తప్పదు'' అని ఆగి, మళ్లీ కొనసాగించాడు.

రాజారావు ఆ ఆలోచనా సరళి నచ్చింది. రిటైర్మెంటు ఆలోచన తనలో ప్రవేశించాక ఎంతగా ఆవేదన పడ్డాడో? తనకే తెలుసు. తనలా ఆ ఆలోచన ప్రవేశించిన వాళ్లకి తెలుసు. ఆలోచనకి దూరంగా వున్న వారికి తెలుసు. ఇక్కడ దగ్గరా దూరం అనేది కాలం కొలతలో.

''మీ పని నేను చాలా నిశితంగా గమనించాను. చాలా ఇంప్రెసయ్యాను. మీకు ఆసక్తి వుంటే చెప్పండి.. నా ఫ్రెండొకతను ప్రైవేటు ఫర్మ్ నడుపుతున్నాడు. మీలాంటి అనుభవంగల వారి కోసం చూస్తున్నాడు''

పెద్ద కెరటం వచ్చి బలంగా తాకినంత విభ్రాంతి కలిగింది రాజారావుకి. మనిషి సంపాదించిన డబ్బుకి కాదు, దాని వెనకున్న స్కిల్‌కి గుర్తింపు రావాలి. మేనేజర్‌కి వుద్వేగంగా కృతజ్ఞతలు చెప్పి ఇవతలికొచ్చాడు. ఆ వుద్యోగంలో తను చేరతాడో చేరడో అది వేరే విషయం. తనింక మీదట ఎందుకూ పనికిరాడనే భావన తొలగిపోయి క్రమంగా చైతన్యం చోటు చేసుకుంటోంది. అది చాలా ముఖ్యమైనది. భార్య ఓదార్పు కూడా ఇవ్వని శక్తినిచ్చింది. అతనిలో సుస్పష్టమైన మార్పు.



సాయంత్రం దాకా సరదాగా తిరిగాడు. తర్వాత ఫేర్‌వెల్ పార్టీ ఇచ్చి అదయ్యాక ఇంట్లో వదిలిపెట్టారు.

ఇంటి దగ్గర మరో సర్‌ప్రయిజ్.

కొడుకులు, కోడళ్లు, కూతురు, అల్లుడు, ఒక్కగానొక్క చెల్లెలితో సహా అందరూ వచ్చేసి వున్నారు. అతనికోసం ఎదురుచూస్తున్నారు.

''మీరెప్పుడొచ్చారురా?'' అభిమానంగా అడిగాడు.

''రాత్రంతా నువ్వు బాధపడ్డావని వదిన ఫోన్‌చేసి చెప్పింది. అంత బాధకేముంది? బాధ్యతలు తీరాయి. హాయిగా ఏ క్లబ్‌లోనో మెంబర్‌షిప్ తీసుకుని ఓపికున్నన్నాళ్లూ సరదాగా గడపండి. పిల్లలున్నారు. వాళ్ల దగ్గరకెళ్లండి. అంతేగానీ బాధెందుకు?'' పిల్లల జవాబు వెంబడే చెల్లెలి మందలింపు.

''మాతో వచ్చెయ్ తాతయ్యా! ఇంక ఆఫీసుకి వెళ్లక్కర్లేదటగా'' అడిగాడు పదేళ్ల పెద్దమనవడు. అందరి చూపులూ అటు తిరిగాయి. రాజారావేం జవాబిస్తాడోనని.

కానీ అతను నవ్వేసి వూరుకున్నాడు.

రాజారావు చెల్లెలు అదే రోజు తిరిగి వెళ్లిపోయింది. వాళ్లది ఆ వూరే. రాత్రి భర్త వచ్చి తీసుకెళ్లాడు. తర్వాతి రెండు రోజులు సరదాగా గడిచాయి. మూడోరోజు రాత్రి రాజారావు వంటరిగా కూర్చున్నప్పుడు వెళ్లి అడిగాడు శ్యామ్- పెద్దకొడుకు.

''తర్వాతేం చేద్దామనుకుంటున్నారు నాన్నా?'' అని తండ్రి నుంచీ జవాబేం రాకపోవటంతో తనే మళ్లీ అన్నాడు- ''ఇక్కడ మీరిద్దరే ఎందుకు? మా దగ్గరకొచ్చేయండి. అక్కడ నాకు కోపరేటివ్ సొసైటీలో స్థలం ఎలాటైంది. నాలుగ్గదులు వేసుకుంటే హాయిగా వుండచ్చు. మీ బెనిఫిట్స్ ఎంతుండ

యస్.శ్రీదేవి

వచ్చు?''

రాజారావుకి ఇబ్బందిగా అనిపించింది. ''ఇంకా ఏమీ ఆలోచించుకోలేదు'' ముక్తసరిగా అన్నాడు. అంతేగానీ భార్య తనతోఅన్న మాటల్ని ఫ్రీగా కొడుకుతో చెప్పలేకపోయాడు.

తండ్రి ధోరణికి శ్యామ్ హర్టయ్యాడు. తనని నమ్మలేకపోతున్నాడా? దిగ్భ్రాంతిగా అనుకున్నాడు. రిటైరవబోతున్నాడనగానే తన దగ్గరకో తమ్ముడి దగ్గరకో వచ్చేస్తాడనే అప్పటిదాకా అనుకుంటున్నాడతను. రిటైర్మెంటు బెనిఫిట్సు ఎంతొస్తాయో కచ్చితంగా తెలీదతనికి. దరిదాపుల్లోనే వూహించుకున్నాడు. మూడు భాగాలు చేస్తే తలో రెండు లక్షలూ వస్తుండవచ్చు. వాటితో ఇంటిపని మొదలుపెడితే లోన్లతో పూర్తిచేయవచ్చని లెక్కలేసుకున్నాడు. కానీ తండ్రి.. ఇలా? సంభాషణ ఎలా పొడిగించాలో తెలీక కొద్దిసేపు అలాగే వుండి, లేచి వెళ్లిపోయాడు.

## సహజసిద్ధం

**కొంతమందికి నటన సహజసిద్ధంగా వస్తుంది. మరికొందరికి కాకతాళీయంగా వస్తుంది. ఇందులో మొదటి కోవకి చెందిన వ్యక్తినని చెప్పుకుంటోంది మున్మున్‌సేన్ ముద్దులపట్టీ రైమాసేన్. 'నాకు చిన్నప్పటి నుంచీ సినిమాలంటే ఎంతో ఆసక్తి. ఇది నా తల్లినుంచో, నా సోదరి నుంచో, నా పూర్వీకుల నుంచో వచ్చిన వారసత్వం కానేకాదు. అంతేకాదు నా దృష్టిలో నటన మనకి మనం చేయాల్సింది. మన టాలెంట్‌పై మనకి నమ్మకం ఉండాలి. మేకప్‌లతో ఏదో చేద్దామంటే కుదరదు. ఇతరుల నటనని కాపీ కొట్టి మన గొప్పలు మనం చెప్పుకోకూడదు' అంటొన్న రైమా మాటలు బాగా నేర్చిందంటున్నారు జనం.**

''నువ్వన్నట్టే శ్యామ్ తన దగ్గరకి రమ్మంటున్నాడు. డబ్బిస్తే ఇల్లు కడతాడట'' తర్వాత వచ్చిన భార్యకి చెప్పాడు రాజారావు.

''మీరేమన్నారు?'' ఆత్రుతగా అడిగిందామె.

''ఏమీ చెప్పలేదు''

★ ★ ★


శ్యామ్ తండ్రినడిగిన విషయం ఇంకా అలా అపరిష్కృతంగా వుండగానే మావగారికి హార్టెటాక్ వచ్చిందని ఫోనొచ్చింది. వెంటనే భార్యని తీసుకుని బయల్దేరాడు. అక్కడ జరిగిన విషయాలు అతన్ని బాధపెట్టాయి. జరిగిన విషయాలంటే ఏదీ జరగకపోవటడమే.

అక్కడికి చేరగానే అతని భార్య రాధ ముందు తల్లిని పట్టుకుని ఏడ్చింది. తర్వాత అన్ననీ వదిననీ చూసి మళ్లీ ఏడ్చింది. ఐసీసియూలో వున్న తండ్రిని బయటినుంచీ చూసి ఇంకోమారు ఏడ్చింది.

ఇరవైనాలుగ్గంటల అబ్జర్వేషన్ తర్వాత ఏ ప్రమాదం లేదని చెప్పారు డాక్టర్లు. ప్రస్తుతానికి ఆపరేషన్ కూడా అవసరం లేదన్నారు. పేషెంటుని స్పెషల్ రూంకి మార్చేదాకా వుండి, మళ్లీ వస్తామని తిరిగొచ్చేసారు రాధ, శ్యామ్.

ఆయన పట్ల తమ బాధ్యత ఇంతేనా? శ్యామ్‌కి ఆశ్చర్యం కలిగింది. పదే పదే అదే ప్రశ్నని వేసుకున్నాడు. రాధతో అన్నాడు- ''నువ్వైనా ఇంకో రెండు రోజులుండి రావల్సింది'' అని.

''ఎందుకు? ప్రమాదం లేదన్నారుగా! అమ్మా అన్నయ్యా వదినా ముగ్గురున్నారు. వాళ్లు చూసుకోగ లరు




లెండి. పిల్లల పరీక్షలవగానే మళ్లీ వెళ్తాను'' అంది.

''డబ్బేమైనా అవసరమేమో అడిగావా?''


రాధ ఆశ్చర్యంగా చూసిందతన్ని. తర్వాత నింపాదిగా అంది- ''మనం దేనికి పెడ్తాం? నాన్న పొలం అమ్మిన డబ్బంతా అన్నయ్యకే ఇచ్చాడు. అన్నయ్యే ఈ ఖర్చులన్నీ చూసుకుంటాడు''


జీవితమంటే డబ్బూ లెక్కలేనా? అతనికి కలుక్కుమంది. తండ్రి తనకి జవాబివ్వకపోవడం గుర్తొచ్చింది. దానిక్కారణం కూడా ఈ లెక్కలేనా? అలా అడిగి తొందరపడ్డాననిపించింది.

★ ★ ★

''ఎలా వుందమ్మా, మీ నాన్నగారికి?'' అడిగింది రాజారావు భార్య, కోడల్ని. ''వీలు చూసుకుని మేం కూడా వెళ్లి చూసి వస్తాం'' అని కూడా అంది. రాధ కళ్లనీళ్లు పెట్టుకుంటే దగ్గరకి తీసుకుని ఓదార్చింది. ఇంట్లో మిగిలిన వాళ్లు కూడా వచ్చి రాధని పరామర్శించారు. అక్కడితో ఆ ప్రకరణం ముగిసింది.

హడావిడంతా సద్దుమణిగాక శ్యామ్ తమ్ముడు భరత్ అన్నాడు- ''నాన్నగార్ని కొంత డబ్బు సర్దమందామనుకుంటున్నాన న్నయ్యా! ఫ్లాట్ కొనా లని ఆలో చన'' అని.






అప్పుడు వాళ్లిద్దరే వున్నారక్కడ. మిగిలిన వాళ్లంతా ఎవరి పనుల్లో వాళ్లున్నారు. రాజారావు ఎటో వెళ్లాడు.

శ్యామ్ ఉలిక్కిపడ్డాడు. తనకి కలిగిన ఆలోచన లాంటిదే తమ్ముడికీ కలిగిందన్నమాట. చెల్లెలి మనసులో ఏముందో? అందరికీ పంచివ్వడానికి తండ్రి ఒప్పుకుంటాడా? ఇంత ధీమాగా ఆయన డబ్బుని ఆశిస్తున్న తాము చివరిదాకా ఆయన బాధ్యతని అంతే ధీమాగా మొయ్యగలరా?

చివరి దాకా.. శ్యామ్ ఆలోచనలు అక్కడ ఆగిపోయి గజిబిజిగా అయ్యాయి. ఆయన డబ్బంతా తీసుకుని ''చివర ఎప్పుడొస్తుందాని ఎదురుచూసే పరిస్థితిని కల్పించబోతున్నారా తామంతా?'' తల గిర్రున తిరిగినట్టయింది.

''ఏంటన్నయ్యా, మాట్లాడవు? పది లక్షల దాకా వస్తుందేమో! ఎందుకు వాళ్ల దగ్గర అంత డబ్బుంచటం? ఈ వయసులో వాళ్లకి అంత అవసరాలేం వుంటాయి? ఎలాగా మనమే చూడాలి వాళ్లని. ఇప్పుడే ఏదో ఒకటి నిర్ణయిస్తే బావుంటుంది'' అన్నాడు భరత్.

''నాన్నగారితో మాట్లాడావా?'' అడిగాడు శ్యామ్.

''ఉహూ..అమ్మ దగ్గర అన్నాను''

''ఏమంది?''

''ఇంకా ఆలోచించుకోలేదట''

తల్లితండ్రుల మనసులో ఏముందో శ్యామ్ గ్రహించగలిగాడు. వాళ్లకి స్వతంత్రంగానే వుండాలనుంది.

★ ★ ★

ఆరోజే శ్యామ్ తండ్రితో మాట్లాడాడు.

''తొందరపడి మీ దగ్గర డబ్బు ప్రసక్తి తీసుకొచ్చాను. సారీ నాన్నగారూ!'' అన్నాడు తలొంచుకుని.

''ఎందుకలా అనుకుంటున్నావు?'' అడిగాడు రాజారావు.

''రాధా వాళ్లింట్లో జరిగినవి చూసాక నాలో ఆలోచన మొదలైంది''

''ఏం జరిగిందక్కడ?''

''ఏమీ జరగలేదు''

''సరిగ్గా చెప్పు''

''రాధకి తన తండ్రిపట్ల బాధ్యతేం వుండదా?''

''అంటే?''

''ఇలాంటి టైములో దగ్గరుండడం, డబ్బు సర్దడం..''

''నువ్వొప్పుకోవనుకుందేమో''

''అడిగితే కదా?''

''పోనీ నువ్వే ఇవ్వకపోయావా?''

''నేనా?'' తెల్లబోయాడు శ్యామ్.

రాజారావు చిన్నగా నవ్వాడు. ''నువ్వే. ఏం? మీ మామగారేగా?'' అని ఒక్క క్షణం ఆగి, ''కొంత మందికి కొన్ని తెలీవురా. అందరికీ అన్నీ తెలీవు. మీ అమ్మ చెప్పేదాకా నాకూ కొన్ని తెలీవు. సాపేక్ష సిద్ధాంతాన్ని కనిపెట్టి ప్రపంచాన్ని కుదిపిన ఐన్‌స్టీన్‌కి అన్నం వండడం ఎలాగో తెలుస్తుందంటావా? ప్రతి మనిషికీ అవగాహనా పరిధి వుంటుంది. కొందరికి అది విస్తృతంగానూ మరికొందరికి ఇరుగ్గానూ వుంటుంది. ఆ పరిధి అవతల వున్నది మనకి తెలీనిది. ఇంకొకరు చెప్తుంటే తెలుసుకోవడం ద్వారా కొంతమేరకి విస్తరించుకోవచ్చు. అలా చెప్పినా తెలుసుకోలేనివీ వుంటాయి. అహం చేత కొంత, తెలీడం వల్ల వచ్చే మార్పులకి భయపడి ఇంకొంత. మానవసంబంధాలన్నీ ఈ రెండు చీకటి కోణాల్లోనే కొట్టుకులాడుతున్నాయి. నీ మామగారికి నువ్వెలా స్వతంత్రించి ఏమీ చెయ్యలేకపోయావో మా విష



## అదే ఆకాంక్ష

ఆశ ఆక్సిజన్ లాంటిది. అందులోనూ నిరంతరం ఆశలతో సెట్స్‌లో తిరుగాడే తారల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పదహారణాల తెలుగు తార లయ ఇప్పుడు ఎన్నో ఆశలతో ముందుకిసాగుతోంది. ఉత్తరాది తారలు విజృంభిస్తున్న తరుణంలో కెరీర్‌లో తనకంటూ ఒక స్థానాన్ని సుస్థిరం చేసుకుంది లయ. 'చిన్నప్పటినుంచీ ఒక ప్రణాళిక ప్రకారం ముందుకి వెళ్లడం నాకెంతో ఇష్టం. సినిమాల్లోకి వచ్చాక నా ప్లానింగ్ ఇంకా పెరిగింది. అయితే సినిమాలతో పాటూ చదువు గురించి కూడా నేను ఎక్కువగా పట్టించుకుంటాను. డబ్బుతో పాటూ చదువు కూడా ఎంతో ముఖ్యం అని నా అభిప్రాయం. సినిమాల్లో నటిస్తూ ఎప్పటికైనా జాతీయ అవార్డు సాధించడమే నా లక్ష్యం' అంటూ చిరునవ్వుతో చెప్పుకొచ్చింది. బెస్టాఫ్‌లక్ లయ!

## మీకే చెప్తా

పెళ్లిచేసుకున్నాక చాలా బిజీ అయిపోయిన మాధురీ దీక్షిత్ ఇప్పుడు మళ్లీ సినిమాల్లో చేయడానికి సిద్ధంగా ఉందని వార్తలొస్తున్నాయి. రాజ్‌కుమార్ సంతోషి, ప్రకాష్ ఝా వంటి ప్రముఖులతో ఆమె మంతనాలు జరుపుతున్నట్లు వార్తలొస్తున్న తరుణంలో ఆ సంగతే అడిగితే "నేను ఇప్పుడప్పుడే సినిమాల్లో నటించాలని అనుకోవడం లేదు. అరినేతో చాలా హేపీగా ఉన్నాను. మీరంటున్నట్టు చాలా ఆఫర్లు వస్తున్నాయి. అయితే కొన్నాళ్లపాటు రొటీన్‌కి భిన్నంగా ఇలా తల్లిగా నా బాధ్యతల్ని నిర్వర్తించాలనుకుంటున్నాను. ఏదైనా ఆఫర్ ఒప్పుకుంటే మీకే ముందుగా చెబుతాను కదా' అంటూ ముసిముసిగా నవ్వుతూ సెలవిస్తోంది మాధురీ.



యంలో కోడళ్లూ అంతే. ఐతే వాళ్లకి సాంప్రదాయం కొంత చెప్తుంది కాబట్టి అదొక బలవంతపు బాధ్యతగా చేస్తారు. తప్పించి అందులో అంతఃస్పర్శ వుండదు. మాకు ఓపిక తగ్గాక ఎలాగా తప్పదు''

''......''

''ఈరోజున నేనో రెండు లక్షలిస్తే ఇల్లు మొదలు పెట్టాలని నీ ఆలోచన. ఫ్లాట్‌కి ఎడ్వాన్సివ్వాలని భరత్ ఆలోచన. ఆ రెండు లక్షలూ ఇవ్వటమనే ప్రక్రియ పూర్తయి దాని ప్రభావం తగ్గాక మన మధ్య సంబంధాలు ఎలా వుంటాయనేది నా ప్రశ్న''

''......''

''నువ్వు, రాధ, పిల్లలు.. అది నీ కుటుంబం. అలాగే భరత్. మీరంతా కలిస్తే నా కుటుంబం. కానీ మనం ఉమ్మడి కుటుంబంగా ఎప్పుడూ వుండలేదు. ఎవరికి ఎక్కడ ఉద్యోగాలొస్తే అక్కడ. ఎవరి అవసరాలకీ అవకాశాలకీ వీలుగా వుండిపోయాము. వేర్వేరు కుటుంబాలుగానే వుండిపోయాము. సాంప్రదాయం అనేదొకటి తప్పిస్తే మనం కలిసి వుండడానికి అనువైన అంశాలు ఇంకేవీ లేవు. ప్రస్తుతానికి మేం విడిగానే వుందామనుకుంటున్నాం''

''మీ ఇష్టం నాన్నగారూ'' అన్నాడు శ్యామ్.

''ఇంక డబ్బు విషయానికొస్తే... మీ జీతాల్తో పోలిస్తే నాకొచ్చే బెనిఫిట్స్ చాలా తక్కువ. ముగ్గురు పిల్లల్ని పైకి తీసుకొచ్చి, ఈరోజుకి అప్పులేమీ చెయ్యకుండా మిగిలి, సక్సెస్‌ఫుల్ పర్సన్నని నా తోటివాళ్లచేత అనిపించుకున్న నేను.. ఆ డబ్బు విషయంలో తెలివితక్కువగా వుంటానని అనుకోవద్దు'' చాలా స్పష్టంగా తన మనసులో విషయాలన్నీ చెప్పాడు రాజారావు. ప్రత్యక్షంగా శ్యామ్ తనతో అన్నవాటికీ, భరత్ అన్నాడని భార్య తనతో చెప్పినవాటికీ కూడా జవాబిచ్చాడు. ''నేను నా డబ్బుని దండగ ఖర్చు పెట్టను. భయపడద్దు''

రిటైరవక ముందుకీ ఇప్పటికీ తండ్రిలో ఎలాంటి తేడా కనిపించలేదు శ్యామ్‌కి. అదే వ్యక్తిత్వం. అదే ఆలోచన. ఎలాంటి తడబాటూ లేకుండా తమకి దారి నిర్దేశించేలా.

రాజారావు ప్రకటించిన నిర్ణయానికి యూనియన్ బడ్జెట్ తర్వాత పారిశ్రామిక వేత్తలు వెలువరించే మిశ్రమ స్పందనలాంటిది వ్యక్తమైంది. అలాంటిదే ఇంకాస్త బలీయంగా వ్యక్తమైంది, అతను మనవలందరి పేర్నా కొంత డబ్బు ఫిక్స్ చేసాక.

★ ★ ★

''వచ్చేందేదో పంచిచ్చేస్తే ఆయనకొచ్చే కష్టం ఏమిటట? కట్ట కట్టుకు తీసికెళ్తారా? ఈ ముసలాళ్ల ఖర్చుకి పెన్షను చాలదా?'' రుసరుసలాడింది భరత్ భార్య. ఆమె భావాలు భరత్‌లో ప్రతిబింబించాయి. ముభావంగా ఉన్నాడు.

శ్యామ్‌కి ఈ విషయంలో అసంతృప్తేం లేదు. రాధకీ లేదు. ఇప్పట్నుంచీ వచ్చి తమ దగ్గరుంటాననకుండా మామగారు స్వతంత్రంగా వుంటాననడం ఆమెకి సంతోషాన్నిచ్చింది. భరత్ భార్య వాళ్ల బాధ్యత తీసుకోదు. ఆమెకెంతసేపూ తీసుకోవడమేగానీ ఇవ్వటం తెలీదు. భరత్ భార్యకి తందాన తాన. పెద్దకొడుకు, కోడలిగా తమకి తప్పదు. ఇప్పట్నుంచీ ఎందుకు? అదీకాక మామగారు డబ్బు దుబారా మనిషి కాదు. వచ్చినదాంట్లో ఓ వంతు అప్పుడే పిల్లల పేర పెట్టేసారు. ఇంకేముంటుంది? తాము పంచుకోవడానికీ, వాళ్లు పంచివ్వడానికీ అనుకుంది.

ఆడపిల్లలకి ఆస్తిహక్కు వుందంటారుగానీ అన్నదమ్ములేం పడనిస్తారు? అనుకుంది రాజారావు కూతురు.

వాళ్లందరి స్పందనికీ ప్రతిస్పందించలేదు రాజారావు దంపతులు.

''నాన్న రిటైరయ్యారని మీరు రావటానికి మొహమాట పడకండి. ఎప్పట్లాగే.. ఎప్పుడు రావాలనిపించినా రండి. పిల్లల్ని పంపించండి'' అని అంది రాజారావు భార్య.

అంతా తిరుగు ప్రయాణమయ్యారు.

రాజారావు ప్రస్థానం ఆ మజిలీని దాటి, చివరి మజిలీకి మొదలైంది.